

జాతీయ జెండాతో విద్యార్థిని



పోలీసు పరేడ్‌ను పరిశీలిస్తున్న మంత్రి సవిత



ప్రసంగిస్తున్న మంత్రి సవిత



జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పిస్తున్న మంత్రి



అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శన

జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం

- సమగ్రాభివృద్ధికి చర్యలు
- మంత్రి సవిత
- అట్టహాసంగా స్వాతంత్య్ర వేడుకలు
- ప్రగతికి అద్దంపట్టిన శకటాల ప్రదర్శన
- ఆకట్టుకున్న స్టాళ్లు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

పుట్టపర్తి, ఆగస్టు 15: నూతన జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుదామని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత పిలుపునిచ్చారు. జిల్లా సమగ్రాభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. పట్టణ పరిధిలోని శిరసాని పోలీసు పరేడ్ మైదానంలో గురువారం స్వాతంత్య్ర దినోత్సవాలను అట్టహాసంగా నిర్వహించారు. మంత్రి సవిత ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలనుద్దేశించి మంత్రి ప్రసంగించారు. జిల్లాను అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పేదరిక నిర్మూలన, అర్హులందరికీ సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పాలన సాగుతోందన్నారు. అవినీతి, వివక్ష రహిత, పారదర్శక పాలన అందిస్తున్నామన్నారు. అన్నివర్గాల ప్రజల ఆర్థిక పరిపుష్టి కోసం సూపర్ సిక్స్ పథకాల అమలు, విజన్ ఆంధ్ర 2047కి బాటలు వేద్దామన్నారు. ప్రజాఫిర్యాదులు పరిష్కారవేదిక ద్వారా సకాలంలో ప్రజలకు న్యాయం చేస్తున్నామన్నారు.

ఆకట్టుకున్న శకటాలు, స్టాళ్లు

స్వాతంత్య్ర దినోత్సవాల్లో ఆయా జిల్లా శాఖలు ఏర్పాటుచేసిన శకటాలు జిల్లా ప్రగతిని ప్రతిబింబించాయి. ఇందులో ఐసీడీఎస్, డ్వామా, హౌసింగ్, పంచాయతీరాజ్, పర్యాటకం, వ్యవసాయ, అగ్నిమాపక శాఖల శకటాలను ప్రదర్శించారు. వివిధ శాఖలకు సంబంధించిన స్టాళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పశుసంవర్ధకశాఖ ప్రదర్శించిన మినీగోకులాలు, ఉద్యానవన శాఖ ఏర్పాటుచేసిన స్టాళ్లు ఆకట్టుకున్నాయి. మంత్రితో పాటు కలెక్టర్ టీఎస్ చేతన్ ఇతర అధికారులు స్టాళ్లను సందర్శించి, అభినందించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

జాతీయత ఉట్టిపడేలా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ధర్మవరం కేజీబీవీ, జీవనజ్యోతి స్కూల్ విద్యార్థినులు ప్రదర్శించిన వందేమాతరం నృత్యరూపకం మంత్రముగ్ధులను చేసింది. కదిరి, గోరంట్ల గిరిజన పాఠశాల విద్యార్థినులు లంబాడీ నృత్యంతో సందడి చేశారు. బుక్కపట్నం డైట్ కళాశాల విద్యార్థినులు, చేపట్టిన ఎగురుతుంది జాతీయ జెండా నృత్యరూపకంతో జాతి ఔన్నత్యాన్ని చాటారు. బుక్కపట్నం పాఠశాల, పుట్టపర్తి ఆదర్శ పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

స్వాతంత్య్ర సమరయోధుల కుటుంబీకులకు సన్మానం

స్వాతంత్య్ర సమర యోధుల కుటుంబీకులను మంత్రి సవిత ఘనంగా సన్మానించారు. మడకశిర నియోజకవర్గంలోని మొళవాయి గ్రామానికి చెందిన ఎం గోవిందరెడ్డి, గాజులవారిపల్లి నరసయ్య కుటుంబసభ్యులు శివరాంప్రతాప్, పెడపల్లికి చెందిన ఎగువవీధి చిదంబరరెడ్డి కుటుంబసభ్యులను, నిమ్మలకుంటకు చెందిన తోలుబొమ్మల కళాకారుడు దళవాయి చలపతిని శాలువాతో సన్మానించారు.

472 మందికి పురస్కారాలు

జిల్లాలో పనిచేస్తున్న వివిధ శాఖలకు చెందిన 472 మంది అధికారులు, ఉద్యోగులకు ఉత్తమసేవాప్రశంసాపత్రాలను మంత్రి అందించి, అభినందించారు. కార్యక్రమంలో జేసీ అభిషేక్‌కుమార్, జిల్లా ఎస్పీ రత్న, ఏఎస్పీ విష్ణు, డీఆర్వో కొండయ్య, పెనుకొండ సబ్‌కలెక్టర్ అపూర్వభరత్, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఆర్డీఓలు, డీఎస్పీలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.



ఆకట్టుకున్న శకటం



హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి తదితరులు



విద్యార్థినుల నృత్యం



పెనుకొండలో 500 అడుగుల జాతీయ జెండాతో ఉర్దూపాఠశాల విద్యార్థుల ర్యాలీ


గురుకుల పాఠశాలకు అవార్డు



హిందూపురం(పరిగి), ఆగస్టు 15: విజయవాడలో గురువారం నిర్వహించిన రాష్ట్రస్థాయి స్వాతంత్య్ర వేడుకల్లో పరిగి మండలంలోని కొడిగెనహళ్లి గురుకుల పాఠశాలకు రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డు ప్రదానం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నుంచి ప్రిన్సిపాల్ మురళీధర్ అవార్డు అందుకున్నారు.

చిలమత్తూరులో పారిశ్రామిక క్లస్టర్

ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన.. జిల్లావాసుల్లో హర్షాతిరేకాలు



పుట్టపర్తి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లాకు తీపికబురు అందించారు. చిలమత్తూరులో పారిశ్రామిక క్లస్టర్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. విజయవాడలో గురువారం నిర్వహించిన స్వాతంత్య్ర వేడుకల్లో రాష్ట్ర ప్రగతికి సంబంధించిన అంశాలను సీఎం ప్రసంగంలో వెల్లడించారు. వందరోజుల్లో కొత్త పారిశ్రామిక విధానాన్ని తీసుకొస్తామనీ, అందులో ఎంఎస్‌ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్, ఐటీ, టెక్స్‌టైల్స్, ఎలక్ట్రానిక్, టూరిజం పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో వంద పారిశ్రామిక కారిడార్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అందులో చిలమత్తూరులో ఇండస్ట్రియల్ క్లస్టర్ ఏర్పాటు చేస్తామన్నారు. ఇందులో ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసెంగ్, హార్డ్‌వేర్, ఫార్మా వంటి పరిశ్రమలను స్థాపిస్తామన్నారు. ముఖ్యమంత్రి ప్రకటన జిల్లావాసుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే పెనుకొండ వద్ద కియ, అనుబంధ సంస్థలు, పాలసముద్రం వద్ద కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన నాసిన్, బెల్ ఏర్పాటయ్యాయి. తాజాగా చిలమత్తూరు వద్ద ఇండస్ట్రియల్ క్లస్టర్ ఏర్పాటుకానుండడంతో పారిశ్రామికాభివృద్ధి పరుగులు పెట్టనుంది. పారిశ్రామిక క్లస్టర్‌ను ఎక్కడ ఏర్పాటు చేస్తారన్న చర్చ మొదలైంది. లేపాక్షి హబ్ భూముల్లోనా? టేకులోడు సెజ్ భూముల్లోనా? అనేది తెలియాల్సి ఉంది.

వరములివ్వగ రావమ్మా..

నేడు వరలక్ష్మీ వ్రతం
జోరుగా పూజాసామగ్రి కొనుగోళ్లు
కిక్కిరిసిన మార్కెట్లు



కిక్కిరిసిన హిందూపురంలోని గాంధీ సర్కిల్ మెయిన్ రోడ్డు



జోరుగా పూలు, పండ్లు, పూజాసామగ్రి కొనుగోళ్లు

హిందూపురం అర్బన్, ఆగస్టు 15: వరములిచ్చే వరలక్ష్మీ వ్రతానికి జిల్లా ముస్తాబైంది. వరలక్ష్మీ వ్రతాన్ని శుక్రవారం జిల్లావ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోనున్నారు. పూజాసామగ్రి, సరుకుల కొనుగోళ్లతో జిల్లాలోని మార్కెట్లు గురువారం కిక్కిరిశాయి. పూలు, పండ్లు, అరటి గెలలు, చెరుకు మోసుల కొనుగోలుకు జనం ఎగబడ్డారు. ఉదయం నుంచి రాత్రి వరకు మార్కెట్లలో సందడి కనిపించింది. ఈ నేపథ్యం లో పూలు, పండ్ల ధరలు విపరీతంగా పెంచేశారు.

పురం.. టీడీపీ పరం!

మున్సిపాలిటీలో 19కి చేరిన సంఖ్యాబలం... నేడో.. రేపో.. చైర్మన్ పీఠం కైవసం?

హిందూపురం, ఆగస్టు 15: పురం మున్సిపల్ చైర్మన్ పీఠం టీడీపీ పరంకానుంది. మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో నేడో, రేపో మున్సిపాలిటీపై టీడీపీ జెండా ఎగరనుంది. ఇందుకు రంగం సిద్ధమైంది. కొంతకాలంగా వైసీపీపై అసంతృప్తితో ఉన్న ఆ పార్టీకి చెందిన చైర్‌పర్సన్ ఇంద్రజతోపాటు 8 మంది కౌన్సిలర్లు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సమక్షంలో గురువారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఇక చైర్మన్ ఎంపికే తరువాయి. ప్రస్తుతం టీడీపీ సంఖ్యాబలం 19కి చేరింది. మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న కౌన్సిలర్ డీఈ రమేష్‌ను చైర్మన్ చేయడానికి ఎమ్మెల్యే గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం.

19కి చేరిన సంఖ్యాబలం

మూడేళ్ల క్రితం నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో 38 వార్డులకుగాను తెలుగుదేశం పార్టీ తరఫున ఆరుగురు గెలుపొందారు. 30మంది వైసీపీ, బీజేపీ, ఎంఐఎం నుంచి ఒక్కొక్కరు చొప్పున విజయం సాధించారు. అప్పట్లో వైసీపీకి సంఖ్యాబలం అధికంగా ఉండటంతో 19వ వార్డు నుంచి గెలుపొందిన బోయ సామాజికవర్గానికి చెందిన ఇంద్రజను మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎంపిక చేశారు. ఆమెతోపాటు మరికొంతమంది కౌన్సిలర్లు మాజీ ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ వర్గమని ముద్రపడింది. వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా దీపిక వచ్చినప్పటి నుంచి వారి మధ్య సఖ్యతలేదు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వైసీపీలో ఉండటంకంటే టీడీపీలో చేరి వార్డు అభివృద్ధి చేసుకోవడమే మంచిదని భావించారు. ఈ నేపథ్యంలోనే ఎన్నికలకు ముందు వైసీపీ నుంచి ఇద్దరు, ఎంఐఎం నుంచి ఒకరు టీడీపీలో చేరారు. దీంతో సంఖ్యాబలం తొమ్మిదికి చేరింది. పొత్తు కారణంగా బీజేపీ సభ్యురాలు టీడీపీ మద్దతిస్తారు. దీంతో నిన్నటివరకు పదిగా ఉన్న సంఖ్యాబలం గురువారం రాత్రికి 19కి చేరింది. సాధారణంగా మున్సిపల్ చైర్మన్ కావాలంటే 20 మంది సభ్యుల బలం కావాలి. ప్రస్తుతం టీడీపీకి 19 ఉండగా, ఎంపీ, ఎమ్మెల్యే ఓట్లు రెండున్నాయి. కాబట్టి 21కి అధికార పార్టీ బలం ఉంది. మరికొంతమంది వైసీపీకి చెందిన కౌన్సిలర్లు టీడీపీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారు. దీంతో టీడీపీ సభ్యుడు మున్సిపల్ చైర్మన్ కావడానికి ఎలాంటి అడ్డంకీ లేదు. ఒకట్రెండు రోజుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ స్వచ్ఛందంగా పదవికి రాజీనామా చేయనున్నారు. తరువాత తెలుగుదేశం సభ్యుడిని చైర్మన్‌గా ఎన్నుకోనున్నట్లు తెలుస్తోంది.



పార్టీలో చేరిన కౌన్సిలర్లతో సమావేశమైన ఎమ్మెల్యే బాలకృష్ణ

రమేష్‌కు గ్రీన్‌సిగ్నల్?

టీడీపీకి 19 మంది సభ్యుల బలం చేకూరడంతోపాటు ఎంపీ, ఎమ్మెల్యే ఓట్లు ఉండటం కలిసొచ్చే అంశం. దీంతో ఆరో వార్డు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కౌన్సిలర్ డీఈ రమేష్ మున్సిపల్ చైర్మన్ కావడానికి ఎమ్మెల్యే బాలకృష్ణ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. రమేష్ ప్రస్తుత చైర్‌పర్సన్ ఇంద్రజ సామాజిక వర్గానికి చెందినవారు కావడం కలిసొచ్చే అంశం. ఏది ఏమైనా హిందూపురం మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ వశం అయినట్లే.

పురస్కారాల సంబరం..

అనంతపురం జిల్లా...



ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న

అనంతపురం, పుట్టపర్తిలో గురువారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవాల్లో సేవా పురస్కారాల ప్రదా నోత్సవం సంబరంలా సాగింది. ఇరు జిల్లా కేంద్రాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉ ద్యోగులకు పురస్కారాలు అందజేశారు. అనంతపురం లో మంత్రి పయ్యావుల కేశవ్, పుట్టపర్తిలో మంత్రి సవిత ప్రశంసాపత్రాలు అందజేసి, అభినందించారు. పురస్కారాలు అందుకున్న వారు కుటుంబ సభ్యులతో ఆనందం పంచుకోవడం కనిపించింది. అందుకు సంబంధించిన చిత్రమాలిక ఇది.

అనంతపురం కల్చరల్/పుట్టపర్తి



అనంతపురంలోని పోలీస్ పెరేడ్ మైదానంలో పోలీసుల గౌరవ వందనం

శ్రీసత్యసాయి జిల్లా



మంత్రి సవిత నుంచి సేవాపురస్కారం అందుకుంటున్న పెనుకొండ సబ్‌కలెక్టర్ అపూర్వభరత్

అటవీశాఖాధికారి వినీత్‌కుమార్ | డీఆర్‌ఓ రామకృష్ణారెడ్డి | స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శిరీష | అనంతపురం ఆర్డీఓ వసంతబాబు

పుట్టపర్తి ఆర్డీఓ భాగ్యరేఖ | ధర్మవరం ఆర్డీఓ వెంకటశివారెడ్డి | కదిరి ఆర్డీఓ వంశీకృష్ణ | జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు

గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసులరెడ్డి | కళ్యాణదుర్గం ఆర్డీఓ రాణి సుశ్మిత | అగ్రికల్చర్ అధికారి ఉమామహేశ్వరి | కోఆపరేటివ్ అధికారి అరుణకుమారి | డీటీఓ వీర్రాజు | ఆర్‌ఐఓ వెంకటరమణనాయక్ | ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి | డీఎంహెచ్ఓ దేవి | డీపీఓ ప్రభాకర్‌రావు | అగ్నిమాపక అధికారి శ్రీనివాస్‌రెడ్డి

ఉద్యానవనశాఖ అధికారి చంద్రశేఖర్ | మైక్రోఇరిగేషన్ అధికారి సుదర్శన్ | పట్టుపరిశ్రమలశాఖ అధికారి పద్మావతమ్మ | శుభదాసు పశుసంవర్ధక శాఖ | మత్స్యశాఖ అధికారి, చంద్రశేఖర్‌రెడ్డి | అటవీశాఖ అధికారి రవీంద్రనాథ్‌రెడ్డి

స్వాతంత్ర్య సమరయోధుడు సుబ్రహ్మణ్యం వారసుడు విఠల్ | బాస్కెట్‌బాల్ ప్లేయర్ ద్వారకానాథ్‌రెడ్డి | సీఐ జాకీర్ హుస్సేన్ | శ్రీనివాసులు కంప్యూటర్ ఆపరేటర్ | సుజాత, అకౌంటెంట్ | మధురలాలస సర్వే ఆఫీసర్ | ఏఎస్పీ విజయభాస్కర్‌రెడ్డి | సెబ్ ఏఎస్పీ రామకృష్ణ | ఎస్డీపీఓ ప్రతాప్‌కుమార్ | ఎస్డీపీఓ శివారెడ్డి

భూగర్భ జలవనరుల అధికారి మల్లికార్జునరావు | మార్కెటింగ్ అధికారి ఎంఎల్ఎన్ మూర్తి | డీఎస్ఓ వంశీకృష్ణారెడ్డి | సివిల్‌సప్లై అధికారి అశ్వత్థనాయక్ | డీఎంహెచ్ఓ మంజువాణి | డీసీహెచ్ఎస్ తిప్పేంద్రనాయక్

ఎస్డీపీఓ రవిబాబు | ఎస్డీపీఓ శివ భాస్కర్‌రెడ్డి | ఎస్డీపీఓ జనార్దన్‌నాయుడు | ఏఆర్ డీఎస్పీ మునిరాజు | స్పెషల్‌బ్రాంచి సీఐ ఇందిర | సీఐ ఇస్మాయిల్ | సీఐ దేవానంద్ | లీగల్ అడ్వకేట్ విష్ణువర్ధన్‌రెడ్డి | పీఆర్‌ఓ దామోదర్ | ఎస్ఐ నాగమధు

డీఆర్‌డీఏ పీడీ నరసయ్య | డ్వామా పీడీ విజయేంద్రప్రసాద్ | ఎస్సీ వెల్ఫేర్ శివరంగప్రసాద్ | ట్రైబల్ వెల్ఫేర్ మోహన్‌రాం | బీసీ వెల్ఫేర్ నిర్మలాజ్యోతి | హ్యాండ్‌లూమ్ టెక్స్‌టైల్ అధికారి రమేష్

డీటీ సోమశేఖర్ | ఎస్ఐ ఆంజనేయులు | స్పెషల్ పీపీ సుజన | ఎంపీడీఓ షకీలాబేగం | అడ్మినిస్ట్రేటివ్ అధికారి బాబా ఫక్రుద్దీన్ | సీడీపీఓ డిల్లీశ్వరి | హైమావతి అగ్రికల్చరల్‌శాఖ | జయరాం నాయక్ | ఫారెస్ట్‌సెక్షన్ అధికారి ప్రవీణ్‌కుమార్ | విజయలక్ష్మి డ్వామా

డీఈఓ మీనాక్షి | డీపీఓ విజయ్ కుమార్‌రెడ్డి | హౌసింగ్ డీఈ వెంకటనారాయణ | రవాణాధికారి కరుణాసాగర్‌రెడ్డి | నోడల్ అధికారి శివారెడ్డి | కోఆపరేటివ్ అధికారి కృష్ణానాయక్

విద్యుత్‌శాఖ ఈఈ జేవీ రమేష్ | అంజుమన్ షఫ్రీన్ | శ్రీవిద్య పశువైద్యాధికారి | డాక్టర్ భీమసేనాచారి | వైద్య కళాశాల ప్రిన్సిపాల్ మాణిక్యరావు | డాక్టర్ సురేష్ | అసిస్టెంట్ ప్రొఫెసర్ శైలజ | మెడికల్ అధికారి మాధవ | పారిశ్రామిక శాఖ సుజన | ఈఈ సురేంద్రబాబు

దేవదాయశాఖ అధికారి నరసింహరాజు | పరిశ్రమల అధికారి చాంద్‌బాషా | ఆహారభద్రత అధికారి రామచంద్ర | శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ హిందూపురం | రాంకుమార్, మున్సిపల్ కమిషనర్ ధర్మవరం | వంశీకృష్ణభార్గవ్ పెనుకొండ మున్సిపల్ కమిషనర్

విష్ణుప్రియ లెక్చరర్ | శ్రీధర్ లెక్చరర్ | పీఆర్‌ఓ సూర్య నారాయణరెడ్డి | ఫెన్సింగ్ కోచ్ లక్ష్మీదేవి | ఏఈఈ కావ్య | ఏపీడీ ఫిరోజ్‌ఖాన్ | ఎస్టీఓ లక్ష్మి | ఎక్సైజ్ శాఖ ఏ రమేష్ | ఏబీసీడబ్ల్యూఓ సుభాషిణి | రమేష్ సుంకర

రెడ్‌క్రాస్ ఆలంభన జనార్దన్‌రెడ్డి | మల్లికార్జున హోంగార్డ్ | మల్లేష్ ఏఆర్ ఎస్ఐ | సరస్వతి కానిస్టేబుల్ | మల్లికార్జున కానిస్టేబుల్ | రాము కానిస్టేబుల్

లక్ష్మీనారాయణ హెడ్‌కానిస్టేబుల్ | హరినాథ్ ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్ | ఎస్సీ వెల్ఫేర్ వెంకటలక్ష్మి | పరదేశీ నాయుడు | శింగనమల వార్డన్ మస్తాన్ | చలంబాబు హెడ్‌కానిస్టేబుల్ | రామచంద్ర, హెడ్‌కానిస్టేబుల్ ఎక్సైజ్



ఐఎస్ఓ ప్రశంసాపత్రం అందుకుంటున్న డీఎస్ఓ శోభారాణి

జిల్లా కోర్టులో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

అనంతపురం క్రైం, ఆగస్టు 15: స్థానిక జిల్లా కోర్టులో గురువారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. హైకోర్టు జడ్జి జస్టిస్ మన్మథరావు.. జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయాధికారి శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులు గురుప్రసాద్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.



జిల్లా కోర్టులో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న హైకోర్టు జడ్జి మన్మథరావు

ఉమ్మడి జిల్లాలో పలువురు సీఐల బదిలీ

అనంతపురం క్రైం,ఆగస్టు 15 : అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల ఉమ్మడి జిల్లాల పరిధిలో సీఐల బదిలీలు జరిగాయి. ఆ వివరాలివీ..

సీఐ పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ స్థానం
నాగేంద్రప్రసాద్	తాడిపత్రి అర్బన్	ధర్మవరం వన్‌టౌన్
సాయిప్రసాద్	ఓర్వకల్లు ఎయిర్‌పోర్ట్,కర్నూలు	తాడిపత్రి అర్బన్
రెడ్డప్ప	వన్‌టౌన్,అనంతపురం	ధర్మవరం టూటౌన్
అశోక్‌కుమార్	ధర్మవరం టూటౌన్	వీఆర్‌ఎస్పీ, శ్రీసత్యసాయి
ప్రభాకర్	ఏసీబీ,అనంతపురం	ధర్మవరంరూరల్ సర్కిల్
ఆరోహణరావ్	ధర్మవరం రూరల్ సర్కిల్	వీఆర్,ఎస్పీ, శీసత్యసాయి
అబ్దుల్‌కరీమ్	వీఆర్,ఎస్పీ కడప	హిందూపురం టూటౌన్
నాగేంద్ర	దిశ,ఉమెన్, రాయచోటి	కదిరి రూరల్ సర్కిల్
కౌలుట్లయ్య	సీఐడీ, ఆర్వో, కర్నూలు	శింగనమల సర్కిల్
మనోహర్	మడకశిర	గుంతకల్లు వన్‌టౌన్
రామసుబ్బయ్య	గుంతకల్లు వన్‌టౌన్	వీఆర్,ఎస్పీ,అనంతపురం
శివగంగాధర్‌రెడ్డి	ఏసీబీ, అనంతపురం	తాడిపత్రిరూరల్
లక్ష్మీకాంతరెడ్డి	తాడిపత్రి రూరల్ పీఎస్	వీఆర్,ఎస్పీ,అనంతపురం
ఈరన్న	వీఆర్,ఎస్పీ, శ్రీసత్యసాయి	యాడికి యూపీఎస్
నాగార్జునరెడ్డి	యాడికి యూపీఎస్	వీఆర్ ఎస్పీ,అనంతపురం
వెంకటేశ్వర్లు	వీఆర్, ఆర్వో, అనంతపురం	గుత్తి యూపీఎస్
వెంకటరమణ	ప్రొద్దుటూరు త్రీటౌన్	రాయదుర్గం రూరల్
సంజీవకుమార్	మహిళా పీఎస్,అనంతపురం	ట్రాఫిక్ పీఎస్,తిరుపతి

రోబోట్ పంపులతో రైతన్నకు సంతోషం

తాడిపత్రి, ఆగస్టు15: రోబోట్ పంపుల వాడకంతోనే రైతులకు సంతోషం ఉంటుందని రోబోట్ కంపెనీ డైరెక్టర్ సాగర్ సువాగియా, ఏపీ, తెలంగాణ రాష్ట్రాల డిస్ట్రిబ్యూటర్ లితేషకుమార్ తెలిపారు. పట్టణంలోని బస్టాండు సమీపాన గురువారం న్యూ శ్రీహరి ఇంజనీరింగ్ స్టోర్‌ను సాగర్ సువాగీయా జ్యోతిప్రజ్వలన చేసి, ప్రారంభించారు. అనంతరం రైతులు, మెకానిక్‌లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. రోబోట్ పంపులు అత్యంత నాణ్యతాప్రమాణాలతో తయారు చేస్తున్నామన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కంపెనీ ఎగ్జిక్యూటివ్ మెంబరు వెంకటరెడ్డి, దుకాణ యజమానులు రాఘవేంద్ర, కిష్టయ్య పాల్గొన్నారు.



ప్రారంభోత్సవంలో పాల్గొన్న రోబోట్ కంపెనీ డైరెక్టర్ తదితరులు

సూర్య హాస్పిటల్ ప్రారంభం



ఆస్పత్రిని ప్రారంభిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్ ఎంపీ అంబికా, ఎమ్మెల్యే దగ్గుపాటి తదితరులు

అనంతపురం టౌన్, ఆగస్టు 15: నగరంలోని సాయినగర్ 9వ క్రాస్, అంబేడ్కర్ భవన్ సమీపాన అత్యాధునిక వైద్య సదుపాయాలతో ఏర్పాటు చేసిన సూర్య హాస్పిటల్, సాయిడయాగ్నస్టిక్ సెంటర్‌ను గురువారం రాత్రి రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, అమిలినేని సురేంద్రబాబు, దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్, మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ.. కరువు జిల్లా అనంతలో అధునాతన వైద్యపరికరాలతో ఆస్పత్రిని ఏర్పాటు చేసి, ప్రజలకు వైద్యసేవలందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో టీడీపీ యువనేత పరిటాల శ్రీరామ్, అనంతపురం జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ ధర్మవరపు సూర్యప్రకాష్, డాక్టర్ తమ్మినేని సాయికిరణ్మయి, ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ పీవీ రమణ పాల్గొన్నారు.

పులిపిరికి అరుదైన చికిత్స

» ఆకుపసరుతో నిమిషాల్లో తొలగింపు

అనంతపురం జిల్లా : ఆగస్టు 15: పులిపిర్లకు వడియార మల్లికార్జున అరుదైన చికిత్స నందిస్తున్నారు. ఆకుపసరుతో నిమిషాల్లో శరీరంపై ఉన్న పులిపిర్లు తొలగిస్తామంటున్నారు. అనంతపురం జిల్లాలోని, కీర్తిరెసిడెన్సీ, కమలా నగర్, DCMS రోడ్, అనంతపురం నందు ఆయన పులిపిర్లకు చికిత్స అందిస్తున్నారు. ఈ నెల 15, 16, 17 తేదీల్లో మూడు రోజుల పాటు వాటికి చికిత్స అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా గురువారం పలువురికి పులిపిర్లు తొలగించారు. సాధారణంగా మనిషిలో 7 రకాలుగా ఈ పులిపిర్లు కనిపిస్తాయన్నారు. ఏ రకమైన పులిపిరినైనా సరే తాము సేకరించిన పొడిని తడిపిన దూదితో పులిపిరిపై అద్ది తక్షణమే తొలగిస్తామన్నారు. అనంతరం అదే పొడి మళ్లీ పులిపిరి తొలగించిన ప్రదేశంలో అద్దుతామన్నారు. శుక్ర,శని రెండు రోజుల్లో మాత్రమే వైద్యం అందుబాటులో ఉంటుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. 9849628485 నెంబర్లులోని సంప్రదించాలన్నారు.



పులిపిర్లపై చికిత్స చేస్తున్న దృశ్యం

స్వాంతంత్ర్యోద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలి: డీఆర్ఎం

గుంతకల్లు, ఆగస్టు 15: స్వాతంత్ర్య స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని డీఆర్ఎం విజయకుమార్ పేర్కొన్నారు. స్థానిక రైల్వే గ్రౌండులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 9 గంటలకు డీఆర్ఎం రైల్వే గ్రౌండులో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆర్పీఎఫ్, స్కౌట్స్ శాఖల క్యాడెట్ల సైనిక వందనాన్ని స్వీకరించి జీఎం పంపిన స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని వినిపించారు. ఈ సందర్భంగా రైల్వే పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. స్థానిక జీఆర్పీ ఎస్పీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్పీ చౌడేశ్వరి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రతిభ చూపిన సిబ్బందికి అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో డీఎస్పీ అజీజ్, సీఐలు, ఎస్ఐలు, పోలీసు అధికారుల సంఘ నాయకుడు వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.



జెండా వందనం చేస్తున్న డీఆర్ఎం విజయ కుమార్



జీఆర్పీ ఎస్పీ చౌడేశ్వరి

చేనేత పరిశ్రమను ఆదుకోండి

గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎంను కోరిన చేనేత డిజైనర్ నాగరాజు

ధర్మవరంరూరల్, ఆగస్టు15: తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతన్న చేనేత పరిశ్రమను ఆదుకోవాలని గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ధర్మవరం పట్టణానికి చెందిన చేనేత డిజైనర్ నాగరాజు కోరారు. గవర్నర్ ఆహ్వానం మేరకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విజయవాడలో ఏర్పాటుచేసిన విందుకు డిజైనర్ నాగరాజు గురువారం హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎంలను కలిసి చేనేత సమస్యలపై లిఖితపూర్వకంగా వినతిపత్రాన్ని అందజేశారు. చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న గడ్డు పరిస్థితిని వివరించారు. నేతన్నకు చేయూతనిచ్చి, పరిశ్రమకు పూర్వ వైభవం కల్పించాలని కోరినట్లు ఆయన తెలిపారు. వీటిపై గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించినట్లు డిజైనర్ నాగరాజు చెప్పారు.


గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎంకు వినతిపత్రాలు అందజేస్తున్న డిజైనర్ నాగరాజు

శ్రీశైలానికి బస్సు సర్వీసు

పుట్టపర్తి టౌన్: పుట్టపర్తి నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి నూతన బస్సు సర్వీసును ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం మధుసూధన్, డీఎం ఇనయతుల్లా, టీడీపీ నాయకులు రామాంజనేయులు, రామలక్ష్మణ్, జనసేన ఇన్‌చార్జి పత్తి చంద్రశేఖర్, బీజేపీ నాయకులు జ్యోతి ప్రసాద్, హరిక్రిష్ణ పాల్గొన్నారు. ఈ బస్సు రోజూ రాత్రి 8.30 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 7.15 గంటలకు శ్రీశైలం చేరుకుంటుంది. అలాగే శ్రీశైలంలో ప్రతి రోజూ రాత్రి 8.00 గంటలకు బయలుదేరి ఉదయం 8.00 గంటలకు పుట్టపర్తి చేరుకుంటుంది.


బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

విజేతలకు కలెక్టర్ బహుమతులు

కొత్తచెరువు : జిల్లా స్థాయిలో వ్యాసరచన, వాక్ చాతుర్యం పోటీలలో విజేత విద్యార్థులకు కలెక్టర్ టీఎస్ చేతన్ బహుమతులు అందజేశారు. స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఆ బహుమతులను అందజేశారు. వాక్ చాతుర్యంలో మొదటి బహుమతి ఎస్ హేమావతి (కుమ్మరవాండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల), రెండో బహుమతి జ్యోతి (తలుపుల ప్రభుత్వ ఉన్నతపాఠశాల), తృతీయ బహుమతి ఎం గణేశ్ (కదిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల) సాధించారు. అలాగే వ్యాసరచన పోటీల్లో ప్రథమ బహుమతి ఆశీషా ఫాతిమా (కదిరి జడ్పీ ఉన్నత పాఠశాల), ద్వితీయ బహుమతి జెస్మిత (తలుపుల ప్రభుత్వ ఉన్నతపాఠశాల), తృతీయ బహుమతి హరిప్రసాద్ (తనకల్లు పాఠశాల) సాధించారు. వీరికి కలెక్టర్ బహుమతులు అందజేశారు.


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కలెక్టర్

టీడీపీలో వైసీపీ కోవర్టులు

ముదిగుబ్బ, ఆగస్టు 15: గత వైసీపీ ప్రభుత్వంలో అనేక కష్టాలు ఎదుర్కొన్నామని, ప్రస్తుతం టీడీపీలో ఉన్న వైసీపీ కోవర్టులతో మళ్లీ ఇబ్బందులు పడుతున్నామని మండల టీడీపీ నాయకులు వాపోయారు. గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు ఐదేళ్లలో మండలంలో దౌర్జన్యంగా భూములు కబ్జాలు చేశారని, టీడీపీ కార్యకర్తలపై అక్రమ ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసులు పెట్టి జైలుకు పంపించారని అన్నారు. అక్రమ కేసులతో టీడీపీ కార్యకర్తలు అనేక ఇబ్బందులు పడ్డారని వాపోయారు. ఎన్నో కష్టాలకు ఓర్చుకొని కూటమి విజయం కోసం పాటుపడి, అధికారంలోకి తెచ్చుకున్నామన్నారు. అయితే కొందరు వైసీపీ నాయకులు సొంతంగా టీడీపీ కండువాలు కప్పుకొని చలామణి అవుతున్నారన్నారు. అలాంటి కోవర్టులను దూరం పెట్టాలన్నారు. కూటమి నాయకులతో కొందరు వైసీపీ నాయకులు చట్టాపట్టాలేసుకొని, గత ప్రభుత్వంలో లాగా అరాచకాలు సాగిస్తున్నారన్నారని అన్నారు. ఇలాంటి వైసీపీ కోవర్టులపై చర్యలు తీసుకోవాలని మంత్రి సత్యకుమార్ యాదవ్, టీడీపీ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి రమేష్ బాబు, టీడీపీ మండల కన్వీనర్ కరణం ప్రభాకర్, క్లస్టర్ ఇన్‌చార్జి తుమ్మల మనోహర్, టీడీపీ నాయకులు చినగాని కిష్టయ్య, సూర్యశేఖర్ రాజు, సూరి, మహబూబ్ పీరా, ఆనంద్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

మల్లమీదపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ ముట్టడి

గాండ్లపెంట, ఆగస్టు 15: మండలంలోని మల్లమీదపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను బొల్లుగుట్లపల్లి, ఎర్రచేనేపల్లి, మల్లమీదపల్లి, కోటూరు తదితర గ్రామస్థులు గురువారం రాత్రి ముట్టడించారు. వారు మాట్లాడుతూ.... నాలుగు రోజులుగా రాత్రి వేళల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని వాపోయారు. సమస్యను ఏఈ విశ్వనాథ్ దృష్టికి తీసుకెళ్లానా పట్టించుకోలేదని మండిపడ్డారు. రాత్రి సమయంలో విద్యుత్ లేకపోవడంతో ఉక్కపోత, దోమలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. వీధుల్లో విషసర్పాలు సంచరిస్తున్నాయని ఆందోళన చెందారు. విద్యుత్ అంతరాయంపై అధికారులను అడిగితే బ్రేక్‌డౌన్ అంటూ సమాధానాలిస్తున్నట్లు చెప్పారు. సంబంధిత లైన్‌మ్యాన్లు అందుబాటులో లేకపోవడంతో సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. సమస్యను పరిష్కరించేవరకు ఆందోళనను విరమించబోమని గ్రామస్థులు భీష్మించారు. దీనిపై ట్రాన్స్ ఏఈని వివరణ కోరగా వర్షాల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితోందని, లైన్‌మ్యాన్లను పంపి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు.


సబ్‌స్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న గ్రామస్థులు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



కదిరి, (అమడగూరు): అమడగూరులోని నారాయణస్వామి మఠం మలుపు వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కదిరిలోని నల్లగుట్ట వీధికి చెందిన అల్లాబకాష్ (24) మరణించాడు. ఇతను బెంగుళూరు నుంచి కదిరికి బైక్‌పై బయలుదేరారు. అమడగూరులో వెళ్తుండగా.. ఇతని బైక్ అదుపు తప్పి.. కదిరి నుంచి కర్నాటక బాగేపల్లికి వెళ్తున్న ఏపీఎస్ ఆర్టీసీ బస్సును ఢీకొంది. ఈ ప్రమాదంలో అల్లాబక్ష అక్కడికక్కడే మరణించాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. మృతదేహాన్ని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అల్లాబక అవివాహితుడు.


పుట్టపర్తి ఎస్పీ క్యాంప్ ఆఫీస్‌లో ఎస్పీ రత్న, డీపీఓలో ఏఎస్పీ విష్ణు, జిల్లా జూనియర్ సివిల్ కోర్టులో న్యాయాధికారి రాకేష్, ధర్మవరం కోర్టులో సీనియర్ సివిల్ న్యాయాధికారి గీతావాణి జెండా ఆవిష్కరణ


పుట్టపర్తిలో తహసీల్దార్ కార్యాలయం వద్ద..


నల్లచెరువు మదరసాలో ఎమ్మెల్యే కందికుంట


ధర్మవరం గ్రంథాలయం వద్ద జాతీయ పతాకావిష్కరణ


ధర్మవరం ఆర్డీఓ కార్యాలయం వద్ద ఆర్డీఓ వెంకటశివరామిరెడ్డి, డీఎస్పీ కార్యాలయం ఎదుట డీఎస్పీ శ్రీనివాసులు, ఎన్జీఓ హోం వద్ద తహసీల్దార్ నటరాజ్, కదిరి పోలీస్ స్టేషన్‌లో సీఐ నారాయణరెడ్డి జెండా ఆవిష్కరణ


స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో ధర్మవరంలో రూపారాజా పీసీఎంఆర్, ముదిగుబ్బలో విశ్వభారతి, కొత్తచెరువులో విశ్వభారతి పాఠశాలల విద్యార్థులు

ముువ్వన్నెల జెండా రెపరెపలు

ఆంధ్రజ్యోతి, న్యూస్‌నెట్‌వర్క్: జిల్లావ్యాప్తంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మువ్వన్నెలజెండాలు రెపరెపలాడాయి. జిల్లా కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర కోసం ప్రాణాలర్పించిన వారిని స్మరించుకున్నారు. వారి అడుగుజాడల్లో నడిచి దేశసమగ్రతను, సార్వభౌమత్వాన్ని కాపాడుకుంటామని ప్రతిజ్ఞచేశారు. పుట్టపర్తిలో ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ భాగ్యరేఖ, జిల్లా జూనియర్ సివిల్ కోర్టులో న్యాయాధికారి రాకేష్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అనుపమ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ రమణారెడ్డి, మునిసిపల్ కార్యాలయంలో మునిసిపల్ చైర్మన్ ఓబులపతి జాతీయ జెండాను ఆవిష్కరించారు.


జాతీయ నాయకుల వేషధారణలో అమడగూరు చౌడేశ్వరి, ప్రతిభాపాఠశాల చిన్నారులు


జాతీయ నాయకుల వేషధారణలో కదిరి శాంతినికేతన్, కదిరి బాలుర పాఠశాల విద్యార్థులు






నల్లమాడ తహసీల్దార్ కార్యాలయం వద్ద..


చిగిచెర్లలో వరిమడిలో జెండా వందనం చేస్తున్న మహిళాకూలీలు


నంబులపూలకుంట ఎంపీడీఓ కార్యాలయంలో..


కొత్తచెరువు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగరాజు, బుక్కపట్నం మసీదులో తహసీల్దార్ షాబుద్దీన్, టీడీపీ నాయకులు, ధర్మవరం బీజేపీ కార్యాలయం వద్ద నాయకుల జెండా ఆవిష్కరణ



ఓడీసీలో టీడీపీ కార్యాలయం వద్ద, ధర్మవరం జనసేన పార్టీ కార్యాలయం వద్ద జెండా వందనం, ధర్మవరం కాకతీయ విద్యానికేతన్, యశోద పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు

అవినీతి రహిత సమాజాన్ని నిర్మిద్దాం

స్వాతంత్ర్య దినోత్సవంలో ఎమ్మెల్యే కందికుంట

కదిరి, ఆగస్టు 15: అవినీతి రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రజలు, ఉద్యోగులు సహకరించాలని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కోరారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం పట్టణంలోని పలుచోట్లు ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. మొదట స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు. అక్కడ పారిశుధ్య కార్మికులకు ఉచితంగా దుస్తులు అందించారు. అనంతరం ఉద్యోగులకు అవార్డులు అందించారు. అలాగే మదరసాకు వెళ్లా జెండాను ఆవిష్కరించారు. అనంతరం బాలుర ఉన్నత పాఠశాల, కుటాగుళ్ల మున్సిపల్ హైస్కూల్, వికలాంగుల భవనం వద్ద జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అవినీతికి అందరూ దూరంగా ఉండాలన్నారు. నియోజకవర్గంలో అవినీతి ప్రక్షాలన మొదలు పెట్టామన్నారు. కుల, మత, పార్టీలకు అతీతంగా ప్రక్షాలన చేస్తున్నామని, ఇందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఆక్రమణల తొలగింపు కోసం అందరూ సహకరించాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, ఎంఈఓలు చెన్నక్రిష్ణ, ఓబుళరెడ్డి, ప్రధానోపాధ్యాయులు లియాక్, బాబుప్రసాద్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

నల్లచెరువు మదరసాలో...

నల్లచెరువు : స్థానిక మదరసాలో ఏ రిజుల్ ఉలూమ్‌లో ఎమ్మెల్యే కందికుంట జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ... మరదసాకు ప్రహరీగోడను మూడు నెలల్లో నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మౌలానా హయాద్‌ఖాన్, మాబూ సాబ్, ఆంజనప్ప, నరసింహులు, శ్రీనివాసులు, ఎస్‌పీ మాబ్‌పీరా, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

పతాకాన్ని ఆవిష్కరించిన పరిటాల శ్రీరామ్

ధర్మవరం, ఆగస్టు 15: పట్టణంలోని గాంధీనగర్ టీడీపీ కార్యాలయం వద్ద టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ జెండాను ఆవిష్కరించారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో దేశం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ఆధ్వర్యంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కమతంకాటమయ్య, చింతలపల్లి మమహేశ్, బీరే గోపాలక్రిష్ణ, పరిశే సుధాకర్, పురుషోత్తం గౌడ్, చింతపులుసు పెద్దన్న, భీమనేని ప్రసాద్ నాయుడు, మాధవరెడ్డి, నాగూర్ హుస్సేన్, రాళ్లపల్లి షరీఫ్, అంబటి సనత్, చీమమల రామాంజి, చీమలసూరి, కరెంటు ఆది, అత్తర్‌రహీం,కేశగాళ్లశీన, రాంపురంశీన, చీమల నాగరాజు, చీమల సుబ్బరాయుడు, తిరుపాల్, చిన్నూరు విజయ్, అమరాసుధాకర్ పాల్గొన్నారు.


జెండా ఆవిష్కరిస్తున్న పరిటాల శ్రీరామ్, నాయకులు

విజేతలకు విద్యాసామగ్రి పంపిణీ

ధర్మవరం, ఆగస్టు 15: స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక 25వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి భీమనేని ప్రసాద్‌నాయుడు విజేత విద్యార్థులకు విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. 25వ వార్డులోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో ఆయన జెండా ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన పలు పోటీల్లో విజేతలుగా నిలిచిన 40 మందికి రూ.5 వేలు విలువ చేసే విద్యాసామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నాగప్ప, ఉపాధ్యాయులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.


విద్యా సామగ్రిని అందచేస్తున్న భీమనేని ప్రసాద్‌నాయుడు



జాతీయ పతాకంతో చిన్నారులు



పెనుకొండలోని టీడీపీ కార్యాలయంలో వేడుకల్లో మంత్రి సవిత



మడకశిరలో పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



పెనుకొండలో సబ్ కలెక్టర్ అపూర్వభరత్..



పెనుకొండ కోటపై రెపరెపలాడుతున్న జాతీయ జెండా

మురిసిన మువ్వన్నెల పతాకం

ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్: స్వాతంత్ర్య వేడుకలను వాడవాడలా ఘనంగా జరుపుకున్నారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది. గ్రామాలు, పట్టణాలు తేడా లేకుండా జాతీయ జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రైవైట్ పాఠశాలల్లో విద్యార్థులు, నాయకులు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వీరుల త్యాగఫలమే మన ఈ స్వేచ్ఛా స్వాతంత్రమని పలువురు కొనియాడారు. హర్‌ఘర్ తిరంగ్ అనే ప్రధాని పిలుపుతో ప్రతి ఇంటా జాతీయ జెండా రెపరెపలాడింది. జాతీయ జెండాను చేతబూని చిన్నారులు ఉత్సాహంగా తిరిగారు. వాహనాలకు జండాను తగిలించుకొని యువకులు దేశ భక్తిని చాటారు. జాతీయ గీతాన్ని ఆలపిస్తూ స్వాతంత్ర పోరాటంలో అశువులు బాసిన దేశనాయకుల పోరాట పటిమను విద్యార్థులకు నాయకులు చాటిచెప్పారు.



లేపాక్షిలో దేశ నాయకుల వేషధారణలో విద్యార్థులు



గుడిబండ రెవెన్యూ కార్యాలయం వద్ద...



చిలమత్తూరు ఎంపీడీఓ కార్యాలయం వద్ద..



సోమందేపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



శ్రీకంఠాపురంలో పతాకావిష్కరణ



ఎమ్మెల్యే బాలకృష్ణ నివాసం వద్ద..



హిందూపురం మున్సిపల్ కార్యాలయంలో..



ఎంపీ కార్యాలయంలో జాతీయ నేతలకు నివాళి



చంద్రగిరిలో మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు



అలరించిన నారాయణ విద్యార్థుల నృత్యాలు



పాంచజన్య విద్యార్థుల విన్యాసం



నీలకంఠాపురంలో రఘువీరారెడ్డి..



పెనుకొండలో శాంతినికేతన్ పాఠశాల విద్యార్థులు



చిలమత్తూరులో టీడీపీ నాయకులు..



అలరించిన విద్యార్థినుల నృత్యం



పరిగిలోని టీడీపీ కార్యాలయం వద్ద..



ఫోర్‌వీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



సీఅండ్ ఐజి మిషన్ చర్చి ఆధ్వర్యంలో..



జేకేపబ్లిక్ స్కూల్‌లో



గోరంట్లలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న టీడీపీ నాయకుడు ఉమర్‌ఖాన్



రొళ్లలో విరాళం అందజేస్తున్న చైర్‌పర్సన్ సుమ



కగ్గల్లులో...



గోరంట్ల టీడీపీ కార్యాలయంలో..

పేదల ఆకలి తీర్చడమే ధ్యేయం: మంత్రి



అన్న క్యాంటీన్‌లో భోజనం వడ్డిస్తున్న మంత్రి సవిత

పెనుకొండ టౌన్, ఆగస్టు 15: టీడీపీ పాలనలో రూ.5కే కడుపునిండా అన్నం పెట్టాలన్న ఉద్దేశంతోనే అన్న క్యాంటీన్లను ప్రారంభించామని మంత్రి సవిత పేర్కొన్నారు. పట్టణంలో మంత్రి ఆధ్వర్యంలో 427 రోజులుగా అన్నా క్యాంటీన్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. గురువారం పలువురికి స్వయంగా అన్నం వడ్డించిన మంత్రి మాట్లాడుతూ రూ.5కే పేదల ఆకలి తీర్చడమే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 100 అన్న క్యాంటీన్లను ప్రారంభించామన్నారు. ఎందరో కార్మికులు ఇక్కడికి వచ్చి భోజనం చేస్తున్నారన్నారు. క్యాంటీన్‌ను నిరంతరరాయంగా కొనసాగిస్తామన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

పెనుకొండ, ఆగస్టు 15: స్థానిక బహుజన చైతన్యవేదిక సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. గురువారం గిరిజన గురుకుల పాఠశాలలో సంస్థ అధ్యక్షులు, హైకోర్టు న్యాయాధికారి శివ రామక్రిష్ణ చేతులమీదుగా 2023-24లో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన పెనుకొండ, రొద్దం, సోమందేపల్లి పాఠశాలల విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు మొమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సరోజమ్మ, సంస్థ సభ్యులు వెంకటేశులు, రవికుమార్, నాగరాజు, ఈశ్వర్, నరసింములు, అంజినప్ప పాల్గొన్నారు.

'విద్యాజ్యోతి' చెక్కుల అందజేత

హిందూపురం(పరిగి), ఆగస్టు 15: కెనరాబ్యాంక్ మూడేళ్లుగా 'విద్యాజ్యోతి' పథకం ద్వారా పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తోంది. పరిగి కెనరాబ్యాంక్ నూతన మేనేజర్ అలీబాబా పాఠశాలలో పేద విద్యార్థుల చదువులు, మొదటి స్థానం కలిగిన విద్యార్థులకు గురువారం చెక్కులను అందజేశారు. 5నుంచి7వ తరగతి వరకు రూ.3వేలు, 8 నుంచి 10వ తరగతి వరకు రూ.5వేలు తమ తల్లుల ఖాతాలో వేసినట్లు ఆయన తెలిపారు.

యువకుడికి తీవ్రగాయాలు

హిందూపురం(సోమందేపల్లి), ఆగస్టు 15: సెలవు దినాన్ని ఆహ్లాదంగా గడపాలనుకున్న యువకుడు తీవ్రగాయాలపాలయ్యాడు. గురువారం సోమందేపల్లికి చెందిన రవితేజ మండల పరిధిలోని నాగినాయనిచెరువు తండా సమీపాల్లోని జలపాతాల వద్దకు స్నేహితులతో కలిసి వెళ్లాడు. రాళ్ల పైనుంచి ఒక్కసారిగా జారిపడ్డాడు. తలకు బలమైన గాయాలు కావడంతో స్నేహితులు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వైద్యులు హిందూపురానికి తరలించారు. పోలీసులు దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు.

తేలుకుట్టి విద్యార్థినికి అస్వస్థత

పెనుకొండ రూరల్, ఆగస్టు 15 : రొద్దం మండలంలోని పాతర్లపల్లిలో తేలుకుట్టి తీవ్ర అస్వస్థతకు గురైన సంఘటన గురువారం చోటుచేసుకుంది. పాతర్లపల్లి గ్రామానికి చెందిన నాగరాజు కుమార్తె దీక్షిత డిగ్రీ చదువుతోంది. ఇంట్లో బట్టలు మడత పెడుతుండగా అందులో ఉన్న తేలు చేతికి కాటేసింది. తల్లిదండ్రులు పెనుకొండ ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేశారు.

ఎమ్మెల్యే బాలయ్యకు ఘన స్వాగతం

చిలమత్తూరు, ఆగస్టు 15: ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు గురువారం సాయంత్రం కొడికొండ చెక్‌పోస్టులో ఘన స్వాగతం లభించింది. బెంగళూరు విమానాశ్రయం నుంచి 44వ జాతీయ రోడ్డు మార్గాన కొడికొండ చెక్‌పోస్టుకి చేరుకున్న ఆయనకు అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. ఆయన రాక కోసం వేచియున్న కార్యకర్తలు, అభిమానులు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. హిందూపురం పట్టణ నాయకులతో పాటు లేపాక్షి, చిలమత్తూరు మండలాల వారు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.



ఎమ్మెల్యే బాలకృష్ణకు స్వాగతం పలుకుతున్న టీడీపీ శ్రేణులు

ఇంటి పైకప్పు కూలి దంపతులకు గాయాలు



నేలకూలిన ఇంటి పైకప్పు, గాయపడిన వెంకటేశప్ప

పెనుకొండ రూరల్, ఆగస్టు 15: ఇటీవల కురుస్తున్న వర్షాలకు మండలంలోని మరువపల్లి గ్రామంలో బుధవారం అర్ధరాత్రి సమయంలో మిద్దె కూలి వడ్డె వెంకటేశప్ప, భార్య వెంకటలక్ష్మీ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు బంధువులు తెలిపిన వివరాల మేరకు దంపతులు ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో వర్షానికి తడిసిన ఇంటి పైకప్పు ఒక్కసారిగా కూలిపడడంతో ఇద్దరూ గాయపడ్డారు. కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు గమనించి పరిస్థితి విషయంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆసుపత్రికి తరలించారు. వెంకటేశప్పను మెరుగైన వైద్యం కోసం తిరుపతికి పంపించారు.

అత్త మదలించిందని కోడలు ఆత్మహత్యాయత్నం

గోరంట్ల, ఆగస్టు 15: మండలంలోని సింగిరెడ్డిపల్లికి చెందిన పవిత్ర అత్త మదలించడంతో మనస్థాపానికి గురై గురువారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. వేణుగోపాల్‌రెడ్డి భార్యపవిత్ర వ్యవసాయంపై జీవనం సాగిస్తున్నారు. గురువారం ఇంట్లో నిద్రిస్తుండగా అత్త మందలించింది. దీంతో పవిత్ర క్రిమిసంహారక మందు తాగి అస్వస్థతకు గురయ్యింది. కుటుంబ సభ్యులు గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా వైద్యులు పరీక్షించి హిందూపురం ఆసుపత్రికి తరలించారు.

పాఠశాలలో న్యాయాధికారి తనిఖీ



నిత్యావసరాలను పరిశీలిస్తున్న న్యాయాధికారి

గోరంట్ల, ఆగస్టు 15: పెనుకొండ అదనపు జూనియర్ సివిల్ న్యాయాధికారి ముజీబ్ పసపల సయ్యద్ గోరంట్ల మండలంలోని ఖాజాపురం కస్తూర్బా పాఠశాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు న్యాయ సేవా సమితి ఛైర్మన్ వాసుదేవన్ ఆధ్వర్యంలో పాఠశాలను సదర్శించి లీగల్ లిటరసీ క్యాంపును నిర్వహించారు. పాఠశాల రికార్డులను పరిశీలించారు. తరగతి గదులు, స్టోర్‌గది, వంట గదిని క్షుణంగా పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రిన్సిపాల్ శిరిషా, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు, హాస్టల్, కోర్టు సిబ్బంది ఉన్నారు.

జేఎన్‌టీయూలో పలువురు బాధ్యతల స్వీకరణ

అనంతపురం సెంట్రల్, ఆగస్టు 15: జేఎన్‌టీయూలో పలువురు ప్రొఫెసర్‌లు గురువారం బాధ్యతలు చేపట్టారు. రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్‌గా వైశాలి గోర్పడే, అకడమిక్ ప్లానింగ్ డైరెక్టర్‌గా సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్‌గా చెన్నారెడ్డి బాధ్యతలు చేపట్టారు. వీసీ ప్రొఫెసర్ సుదర్శన రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ క్రిష్ణయ్య మాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను నిర్వహించి వర్సిటీ అభివృద్ధికి దోహదపడతామన్నారు.

ఫ్లవర్ కాదు.. ఫైర్..!

● వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఆకాశానికి పూలధరలు

పెనుకొండ, ఆగస్టు 15 : వరలక్ష్మీ వ్రతం పండగకు అవసరమైన పూలు, పండ్లు కొనడానికి మార్కెట్‌కు వెళ్లిన వినియోగదారులకు పూల ధరలు చుక్కలు చూపించాయి. నిత్యం బెంగళూరు నుంచి రోజాపూలు కేజీ రూ.100 నుంచి రూ.150 వరకు పలికేవి. అయితే ఒక్కసారిగా అవి రూ.300 పలకడంతో ప్రజలు బెంబేలెత్తారు. చామంతి రూ.400, మల్లె రూ.800నుంచి రూ.1000, జాజిమొగ్గలు రూ.500, కనకాంబరాలు రూ.1500 ధరలు పలికాయి. ఇక పండ్ల ధరలు పెరిగిపోయాయి. యాపిల్ కేజీ రూ.200 నుంచి రూ.300, ఆరెంజ్ రూ.170 నుంచి రూ.200, అంజూర్ రూ.200, అరటి డజన్ రూ.70, యాలక్కి రూ.120, పలాసపండ్లు 220, టేకు పండ్లు రూ.200, కివి రూ.200, పూల ధరలు ఇలా ఉన్నాయి. అయినా అవసరానికి తగ్గ పూలు దొరకడంలేదు.

పావగడ : కర్ణాటక వ్యాప్తంగా శుక్రవారం జరగబోయేనే వరమహాలక్ష్మీ పర్వదినాన్ని పురస్కరించుకుని పావగడ పట్టణం కిటకిటలాడింది. ఒక పక్కన స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు, మరోపక్క వరమహాలక్ష్మీ పర్వదినానికి పూలు, అరటి గెలలు, కొనడానికి ప్రజలుఎంతో ఆసక్తి చూపారు.



పూల దుకాణాల వద్ద కిటకిట

ప్రతి హామీ నెరవేరుస్తాం: ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

మడకశిరటౌన్, ఆగస్టు 15 : టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని, పేదలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడంతో భాగంగా తన జీతంలో రూ.1.75లక్షలను నగర పంచాయతీకి అందిస్తున్నట్లు ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు తెలిపారు. గురువారం ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఆవరణంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు సతీమణి ఉమాదేవి చేతుల మీదుగా తొలి నెల వేతనాన్ని రూ.1.75లక్షల రూపాయలను నగర పంచాయతీ అధికారులను అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో ప్రతి పేదవాడి ఇంటికి ఉచిత కొళాయిలు ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పేదల ఆకలి తీర్చడానికి అన్న క్యాంటీన్లను ప్రారంభించామన్నారు. మడకశిరలో అన్న క్యాంటిన్‌లో ఉన్న కంప్యూటర్, ఇతర పరికరాలను మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామి అమ్ముకొన్నారన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి ఇద్దరమూ కలిసి కృషి చేస్తామన్నారు.

వృద్ధాశ్రమానికి దారి చూపండి..

మడకశిర రూరల్, ఆగస్టు 15: మండలంలో ఛత్రం పంచాయితీ వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణంలో ఉన్న తులసీదామ వృద్ధశ్రమానికి దారి చూపించాలని ఆశ్రమంలోని వృద్ధులు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగుండుమల తిప్పేస్వామిని వేడుకోన్నారు. గురువారం ఓ పాఠశాలలో స్వాతంత్రవేడుకల్లో పాల్గొని వెనుతిరుగుతున్నా సమయంలో వృద్ధులు వారి వద్దకు చేరుకుని సమస్యను వివరించారు. గతంలో ఉన్న రహదారిని ప్రస్తుతం మూసివేశారని, ప్రభుత్వం చర్యలు తీసుకుని రస్తా ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్య పరష్కరిస్తానని హామీ ఇచ్చారు.

ఉచిత కంటి పరీక్షలు

హిందూపురం(సోమందేపల్లి), ఆగస్టు 15 : మండల కేంద్రంలో రాజ్యలక్ష్మీ ఆసుపత్రిలో గురువారం ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యులు అర్షియ కంటి సమస్యలతో వచ్చిన వారికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గురువారం పెద్దమ్మ దేవాలయం వద్ద ఉన్న తమ ఆసుపత్రిలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

విరాళాల సేకరణ

హిందూపురం(సోమందేపల్లి), ఆగస్టు 15 : కేరళ రాష్ట్రం వయనాడు వరద బాధితుల సహాయార్థం సీపీఎం అనుబంధ సంఘాల నాయకులు గురువారం విరాళాలు సేకరించారు. రెండు బృందాలుగా విడిపోయి పట్టణంలోని వాణిజ్య సముదాయాలు, సంత మార్కెట్, చిరువ్యాపారులతో విరాళాలు సేకరించగా రూ.11,920 వసూలైనట్లు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తెలిపారు. విరాళాలు ఇచ్చి దాతృత్వాన్ని చాటుకున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు, గంగాధర్, నారాయణ, అంజనేయులు, రామాంజినేయులు, నాగభూషణ, నాగరాజు, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.